## 11న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సెలవు: కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనుటకు గాను ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ రోజున స్థానిక సెలవుగా ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ పోలింగ్ జరిగే ఈనెల 11న ప్రభుత్వ సంస్థల ఉద్యోగులకు సాధారణ సెలవు, ఎన్నికల ప్రాంతంలో ఉన్న షాపులు, సంస్థలు ప్యాక్టరీలలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 10 జనవరి, 2026 | పేజీలు : 08


# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి

### సిపిఐ జాతీయ నేత కె.నారాయణ

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సమస్యలు కాని సమస్య జాతిపిత అంశాన్ని సిపిఐ జాతీయ నేత డా. కె నారాయణ తెరమీదకి తెచ్చారు. సోమవారం మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూసెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహాత్మ గాంధీ దేశానికి జాతిపిత ఇది నిర్వివాదాంశమని, సాయుధ పోరాటం చేసి తెలంగాణ విముక్తి చేసిన రావి నారాయణ రెడ్డి నెహ్రూ కన్నా ఎక్కువ ఓట్లు సాధించారని, ఆయన మాత్రమే తెలంగాణ జాతిపితని నారాయణ స్పష్టం చేశారు. తెలంగాణా ఏర్పాటుకు పేటెంట్ రైట్ మాత్రం కెసిఆర్ దేనని కూడా అన్నారు. 60 కోట్ల పనులు శంకుస్థాపన చేసి స్థానిక ఎమ్మెల్యే మురళీ నాయక్ 5% కమీషన్ తీసుకున్నట్లు ఆయన ఆరోపించారు. ఆలులేదు.. సూలూ లేదు.. కొడుకుపేరు సోములింగ మన్నట్లు యింతవరకు మున్సిపల్ ఎన్నికలే పూర్తికాలేదు. గెలుపోటములు తెలియదు, ముందే కోయిల కూసిందన్నట్లు అవినీతి ముందే కూస్తున్నారని మురళి నాయక్‌ను దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, పంజాల రమేష్, సిపిఐ మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులు 33 వ వార్డు అభ్యర్థి బి అజయ్ సారథి రెడ్డి, 36వ వార్డు అభ్యర్థి పెరుగు కుమార్, 18వ వార్డు అభ్యర్థి రేషపల్లి నవీన్ ,22వ వార్డు అభ్యర్థిని చింతకుంట్ల శ్రీదేవి వెంకన్న, 21 వ వార్డు అభ్యర్థిని ఎండి ఫాతిమా అబ్బాస్, 25వ వార్డు అభ్యర్థిని నర్రా సంధ్యా శ్రావణ్ ,23వ వార్డు అభ్యర్థిని నాగేల్లి యాకమ్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల్లో సిపిఐ,సిపిఎంకు ప్రజాదరణ




### 5,7,24,28 సిపిఐ, 27 వార్డులలో సిపిఎం పోటీ
### గెలుపు దిశగా కమ్యూనిస్టులు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 5 వార్డులలో పోటీ చేస్తున్న కమ్యూనిస్టు పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుంది. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం చూపడంలో కీలక పాత్ర పోషిస్తున్న కమ్యూనిస్టులు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉమ్మడి కమ్యూనిస్టులు ఐదు వార్డులలో పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా గెలుపే లక్ష్యంగా కమ్యూనిస్టులు దూసుకు పోతున్నారు. ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులు గెలిస్తేనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతా యని ప్రజలు విశ్వసిస్తున్నారు.

**ఏడో వార్డులో సిపిఐ అభ్యర్థి నూకల భూలక్ష్మి చంద్రమౌళి ప్రచారం :** భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఎం మద్దతు తో సిపిఐ పార్టీ 7వ వార్డు అభ్యర్థి నూకల భూలక్ష్మి చంద్రమౌళి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారం లో ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ ఎల్.శంకర్ ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు. **కూటమి అభ్యర్థులను గెలిపించండి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కాండి : ఎమ్మెల్యే గండ్ర :** రూపాయల పని మున్సిపల్ 30 వార్డులలో ఉమ్మడి అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం 5వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గంగవరం శ్రీనివాస్, 7వ వార్డు అభ్యర్థి నూకల భూలక్ష్మి చంద్రమౌళి, 24 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వేముల జ్యోతి శ్రీకాంత్, 28వ వార్డు అభ్యర్థి సోతుకు ప్రవీణ్ కుమార్, సిపిఎం అభ్యర్థి ఎర్రం అనూష సతీష్ ల కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కొరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజు కుమార్, సీపీఐ (యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, ముఖ్య నాయకులు మరియు ఆయా వార్డుల ఎన్నికల ఇంచార్జ్ లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి జరగాలంటే సిపిఐ సిపిఎం అభ్యర్థులను అట్లాగే 25 వార్డులలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించి భూపాలపల్లి అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లను ఎమ్మెల్యే అభ్యర్థించారు.

# బడి బస్సును ఢీ కొట్టిన ట్రాక్టర్

### ఒక విద్యార్థి మృతి? విషాదంలో తల్లిదండ్రులు

**ప్రజాపక్షం/సంగెం** సాయంకాలం నోత్రేడెం హై స్కూల్ తీగరాజుపల్లి పాఠశాల బడి గంట మోగింది.. రోజంతా చదువుకుని అలసిపోయిన చిన్నారులు, ఇంటికి వెళ్తున్నామన్న ఉత్సాహంతో బస్సు ఎక్కారు. కానీ ఆ ప్రయాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో సోమవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. శ్రీనగర్ క్రాస్ వద్ద విద్యార్థులతో వెళ్తున్న స్కూల్ బస్సును, ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ బలంగా **ఢీకొట్టడంతో ఈ ఘోరం జరిగింది.ఘటన వివరాలు..** సాయంత్రం నోత్రేడెం హై స్కూల్ తీగరాజుపల్లి పాఠశాల ముగిసిన తర్వాత సుమారు 35 నుంచి 40 మంది విద్యార్థులతో స్కూల్ బస్సు ఇళ్లకు బయలుదేరింది. బస్సు శ్రీనగర్ క్రాస్ దాటుతుండగా.. ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ అదుపు తప్పి బస్సును బలంగా ఢీకొట్టింది. ప్ర మాద తీవ్రతకు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. డ్రైవర్ క్యా బిన్ వైపు తీవ్ర నష్టం జరిగింది. బస్సులోని విద్యార్థులు ఒకరిపై ఒకరు పడటంతో చేతులు, కాళ్లు విరిగి పలువురికి తీవ్ర రక్తస్రావమైంది. ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న వారు కూడా తీవ్రంగా గాయపడ్డారు.

**హుటాహుటిన స్పందించిన పోలీసులు**

ప్రమాదం జరిగిన వెంటనే పెద్ద శబ్దం రావడం, పిల్లల ఆర్తనాదాలు వినిపించడంతో స్థానికులు పరుగున వచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. రక్తమోడుతున్న విద్యార్థులను బస్సులో నుంచి బయటకు తీసి, వెంటనే 108కి సమాచారం అందించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

**ఎంజీఎం వద్ద విషాదఛాయలు**

గాయపడిన చిన్నారుల తల్లిదండ్రులు ఎంజీఎం ఆసుపత్రికి పరుగులు తీశారు. తమ పిల్లల పరిస్థితి ఎలా ఉందో తెలియక ఆందోళనతో కన్నీరుమున్నీరవుతున్నారు. చికిత్స పొందుతూ ఒక విద్యార్థి మృతి చెందినట్లు సమాచారం అందుతుండటంతో విషాదం నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ వేడుకలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ జన్మదిన వేడుకలను వరంగల్ జిల్లా కార్మిక సంఘ అధ్యక్షులు బొల్లా ఈశ్వర్ ఆధ్వర్యంలో వరంగల్ బస్టాండ్ రైల్వే స్టేషన్ కూడలిలో ఉన్న చిరు వ్యాపారులు అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసి శాలువా బొకేతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బస్టాండ్ ఆటో యూనియన్ రైల్వే స్టేషన్ యూనియన్ నాయకులు, స్థానిక చిరు వ్యాపారులు రాజన్న, వాసు బాబు, రణదీప్, శ్రీధర్, నరేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి..

**ప్రజాపక్షం/ నడికూడ:** గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ముస్త్యాలపల్లి గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ పిలుపునిచ్చారు.గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గడిచిన నెల రోజులలో గ్రామంలో పారిశుధ్యం, సైడ్ కాల్వల శుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.గ్రామ నర్సరీలో ప్రజలకు ఉపయోగపడే నాణ్యమైన మొక్కలను పెంచాలని సూచించారు.రానున్న వేసవి దృష్ట్యా గ్రామంలో నీటి కొరత లేకుండా చూడాలని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సభలో పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కరుణ దేవి, ఉపసర్పంచ్ శ్యామల,వార్డు సభ్యులు అరవింద్,వెంకటేశ్వర్లు, కుమారస్వామి,ఆశ వర్కర్ సునీత,అంగన్వాడి టీచర్ నిర్మల, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది స్వామి,సురేష్,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన వెంకన్న సంతోష్..

**ప్రజాపక్షం/నడికూడ:** హనుమకొండలో కెప్టెన్ లక్ష్మీకాంత్ నివాసంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావును(కేటీఆర్)రాగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు,జిల్లా సీనియర్ నాయకులు నాగూర్ల సంతోష్ రావు,పలువురు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న ఎసై సురేష్.

ప్రజాపక్షం / వేలేరు : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను ఎస్ఐ ఎ సురేష్ సోమవారం పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది.ఎసై సురేష్ వివరాల ప్రకారం మండలకేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా టిఎస్ 03VTR1559 నెంబరు గల జాన్ డీర్ ట్రాక్టర్ 5042 Dలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేయుచున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ట్రాక్టర్‌ను పట్టుకొని కేసునమోదు చేయడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది డి రాజ్‌కుమార్,అజయ్‌చందర్,హోమ్‌గార్డ్ పాల్గొన్నారు.

## పది ఫలితాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/హనుమకొండ:** పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా నిర్వహిస్తున్న ప్రత్యేక కోచింగ్ తరగతులపై మండలాల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం అనంతరం, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పదో తరగతి పాఠశాలలు, ప్రభుత్వ హాస్టల్స్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలకు సంబంధించిన అంశాలు, విద్యార్థుల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – ఎస్ఐఆర్) పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమితులైన వివిధ శాఖల జిల్లా అధికారులను ఆయా పాఠశాలలు, హాస్టల్స్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులు, వసతులు, బోధన విధానం, విద్యార్థులకు అందుతున్న సేవలపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియ క్షేత్రస్థాయిలో ఏ విధంగా జరుగుతోందో సమీక్షించి, సర్వే నిర్వహణ తీరుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా ఉన్నత పాఠశాలలు, హాస్టల్స్‌ను సందర్శించాలని, పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక కోచింగ్ తరగతులు సమర్థవంతంగా జరుగుతున్నాయా లేదా పరిశీలించాలని తెలిపారు. హాస్టల్స్‌లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్సులను ఓపెన్ చేసి అందులో వచ్చిన ఫిర్యాదులను కేటగిరీలుగా నమోదు చేసి, సంబంధిత వివరాలతో కూడిన నివేదికను వారం రోజులలో అందజేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్వో వై.వి. గణేష్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షక శ్రమజీవుల హక్కుల రక్షణకై పోరాడుదాం



**ప్రజాపక్షం/వరంగల్ :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ శక్తుల, బడా పారిశ్రామికవేత్తల అనుకూల విధానాలను నిరసిస్తూ కార్మిక కర్షక శ్రమజీవుల హక్కుల రక్షణకై ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరపాలని కేంద్ర కార్మిక సంఘాలు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు, బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాలతో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గ ప్రయోజనాలను కాల రాసిన కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆ లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతు, కూలీలకు ఉపాధి కలిగించి వలసలను నిరోధించేందుకు యూపీఏ ప్రభుత్వం తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజిరామ్ జి చట్టాన్ని చేయడం దుర్మార్గమని, దానిని వెంటనే రద్దుచేసి పాత చట్టాన్ని అమలు పరచాలన్నారు. 200 రోజులు పనులు కలిగించి రోజుకు రూ.700 కూలీ ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరింపచేసి పేదలకు ఉపాధి కల్పించాలన్నారు. కార్మిక కర్షక పోరాటాలను చూసైన ప్రభుత్వం కుంభకర్ణ నిద్రను విడనాడి తన ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకుంటే భవిష్యత్తులో పోరాటాలు మరింత ఉధృతమవుతాయని, పాలకులు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందనిహెచ్చరించారు.

## ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రజావాణి ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం ప్రజావాణి(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు వివరాలు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 43, ఇంజనీరింగ్ 25, రెవెన్యూ 11 హెల్త్, శానిటేషన్ 15, నీటి సరఫరా 05 మొత్తం 99 ఈ కార్యక్రమంలో



అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సిహెచ్ఓ రమేష్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, టిఓ రామకృష్ణ, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/కమలాపూర్:** ఫిబ్రవరి 28 లోపు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి గుండె బాబు సూచించారు. కమలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ.... కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్లను ఇప్పటికి ప్రారంభించని లబ్ధిదారులు రెండు రోజులలో ప్రారంభించని పక్షంలో వాటిని రద్దు పరచడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా బేస్‌మెంట్, బేస్‌మెంట్ కంటే తక్కువ స్థాయిలో ఉన్న గృహలన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అన్నారు. లెంటల్ లెవెల్, రూఫ్ లేవల్ లో ఉన్న లబ్ధిదారులు వారం రోజులలో స్లాబు పూర్తి చేసి ప్లాస్టరింగ్, రంగులు వేసుకోవాలని, స్లాబు పూర్తయిన లబ్ధిదారులు ప్లాస్టరింగ్, రంగులు వేసుకోవాలని అన్నారు. వివిధ స్థాయిలలో పూర్తి చేసిన వారికి వెంట వెంటనే ప్రభుత్వం నిధులు నేరుగా వారి ఖాతాలోకి విడుదల చేస్తున్నదని, మండలంలోని సుమారు 44 మంది లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇందిరమ్మ గృహాలను ప్రారంభించలేదని, వారు రెండు రోజులలో ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సందర్శనలో హౌసింగ్ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి: కలెక్టర్

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ ప్రజల నుండి 118 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత అధికారులు త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వరాలయంలో అన్నాభిషేకం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: మాఘమాసం సోమవారం పురస్కరించుకొని వరంగల్ స్టేషన్ రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వరాలయం ఆకారపు వాడి గుడిలో కాశీ విశ్వేశ్వరస్వామి వారికి కన్నుల పండగగా అన్నాభిషేకం నిర్వహించారు. భక్తులు అన్నాభిషేకం, హారతి సమర్పించి హరహర మహాదేవ అంటూ నినాదాలు చేశారు. శివరాత్రికి ముందు వచ్చే సోమవారం పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అలాగే భక్తులు శివరాత్రికి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆకారపు హరీష్ కుమార్ స్వాతి దంపతులు ఆలయ ప్రధాన అర్చకులు లంకా శివకుమార్, ఆలయ ఈవో కిషన్‌రావు, అనంతుల మల్లికార్జున్, మాడిశెట్టి వేణుమాధవ్, బండారు ఫణిభూషణ్, పద్మజ, స్వర్ణ, రమా, మాధురి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీ ఐక్యతకు ప్రతీకగా గోర్ బంజారా సన్మాన కార్యక్రమం

ప్రజాపక్షం/నెక్కొండః వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చెరువు ముందరి తండా గ్రామ పంచాయతీలో గోర్ బంజారా సమాజం భక్తి భావంతో నిర్వహించిన సన్మాన కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది. గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ శ్రీను, చిన్నకోర్‌పోల్ గ్రామ సర్పంచ్ అనిత బద్రు, ఉప సర్పంచ్‌లతో పాటు వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను గౌరవంగా సన్మానించారు. సీక్వాడి గోర్ బంజారా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గోర్ బంజారా జాతి ఐక్యతను చాటుతూ, సేవాలాల్ మహారాజ్ ఆశయాలను స్మరింపజేసింది. సమాజ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని జాతి అభివృద్ధి, ఐక్యతపై గంభీర సమావేశం ఇచ్చారు. ఈ సందర్భంగా గోర్ బంజారా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## మృతుడి కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత

ప్రజాపక్షం/రాయపర్తిః మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గాడిపెల్లి సారయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి 50 కెజిల బియ్యం నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లేతాకుల రంగా రెడ్డి, గజవెల్లి ప్రసాద్, వార్డు సభ్యులు పరుపాటి రవీందర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లా స్వామి, చిర్ర బిక్షపతి, బాధ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

ప్రజాపక్షం/ కమలాపూర్ః టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రామారావు పై ఫిర్యాదును కమలాపూర్ ఎస్ఐ మధు అందజేస్తున్నట్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిపర్తి మాజీ గ్రామ సర్పంచ్ మాట్ల రవీందర్, ఇల్లందకుంట దేవస్థానం డైరెక్టర్, మర్రిపల్లి గూడెం సమ్మక్క సారలమ్మ చైర్మన్ రిక్కల నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు కొండ తిరుపతి, కమలాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ములుగు :** ములుగు మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఎడ్డే రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య బాధిత కుటుంబాన్ని సోమవారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ అర్రెం వెంకన్న, మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి, భూషణ్, తిరుపతి, సుమన్, తదితరులు పాల్గొన్నారు.


## గూడూరులో కెటిఆర్ సందడి

**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ ఎన్నికల క్రమంలో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బయలుదేరిన మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కెటిఆర్‌కు గూడూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకలు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి మండల అధ్యక్షుడు వెంకటకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలితో ఘన స్వాగతం పలికారు. దీంతో ఒక్కసారిగా కెటిఆర్‌ఆర్‌ను అతి దగ్గరగా చూసిన స్థానికులు ఎంతో ఉత్సాహంగా ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటి పడ్డారు. అదేవిధంగా గూడూరు మండలలానికి చెందిన మురుగుజ్జు దారావత్ వినోద్కు జీవనోపాధి కల్పించేందుకు రూ 2 లక్షల రూపాయాలతో షాప్ ఏర్పాటు చేయిస్తానని కేటీఆర్ హామీ ఇవ్వడం స్థానికుల్లో ప్రశంసలు పోందింది. అనంతరంమహబూబాబాద్‌కు బమలు దేరారు కేటిఆర్ పర్యలనతో గూడూరులో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున ర్యాలి చేపట్టారు

## పిఆర్‌టియు టిఎస్ 55వ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ పిఆర్టియు టిఎస్ 55వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గూడూరులోని ఎంఆర్‌సి ఆవరణంలో సోమవారం జరిగాయి. ఈసందర్బంగా మండల అధ్యక్షుడు సోనబోయిన రవిచంద్ర పథకావిష్కరణ చేసి వందన సమర్పణ చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎంఈఓ రవికుమార్ రాష్ట్ర బాధ్యులు రాసమల్ల బిక్షపతి చింత బాలయ్య మాజీ ఎంఈఓ చిర బిక్షపతి తదితరులు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ వృత్తిని నిబద్ధతతో పనిచేయాలని గుర్తుచేశారు. 55 సంవత్సరాలుగా పిఆర్టిటియు సంఘం ఉపాధ్యాయుల సమస్యల సాధనకోసం కృషిచేసి సాధించిందని గుర్తుచేశారు. మహిళ ఉపాధ్యాయుల కోసం 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్లను తీసుకరావండంలో పిఆర్టియు ప్రముఖ పాత్ర పోషించిందని అన్నారు.అప్రెంటీస్ విధానం రద్దు నేషనల్ ఇంక్రిమెంట్లు సాధనమయ్యాయని ఈసందర్భంగా గుర్తుచేశారు.ప్రస్తుతం సర్వీసులో ఉన్నటువంటి ఉపాధ్యాయులకు టెట్ విధానాన్ని తీసుకురావడం భాధకరమని దీనిని వెంటనే రద్దు చేయాలని సందర్బంగా కోరారు. ఈకార్యక్రమంలో జడ్‌పిహెచ్ఎస్ బాయ్స్ హెడ్మాస్టర్ సత్యనారాయణ జిల్లా భాధ్యులు ఊక లక్ష్మయ్య తోగరు కమలాకర్ రెడ్డి వాంకుడోత్ రాముడు తదితరులు పాల్గోన్నారు.

## వైద్య సేవల్లో మెడికవర్ హాస్పిటల్ ముందంజ



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** అత్యవసర వైద్య పరిస్థితుల్లో వెంటనే నిర్ధారణ, సమయానికి చికిత్స ఎంతో కీలకం. ఈ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రారంభం నుంచే మెడికవర్ హాస్పిటల్స్ 24 గంటల పాటు నిరంతరంగా పనిచేసే ఎమర్జెన్సీ రూమ్ ఇంటెన్సివ్ కేర్ యూ నిట్ రేడియాలజీ సేవలను సమర్థవంతంగా అందిస్తూ, అత్యవసర రోగులకు ఆలస్యం లేకుండా వేగవంతమైన చికిత్సను అందిస్తోంది. హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగం రౌండ్‌దిక్లాక్ సేవలతో అనుభవజ్ఞులైన ఎమర్జెన్సీ వైద్య లు, నర్సింగ్ సిబ్బందితో పనిచేస్తోంది. ట్రామా, గుండెపోటు, స్ట్రోక్, శ్వాసకోశ సమస్యలు వంటి అత్యవసర కేసులను సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రియా జ్ విధానాలను అమలు చేస్తున్నారు. ఐసియు విభాగం ఆధునిక వెంటిలేటర్లు, నిరంతర మానిటరింగ్ వ్యవస్థలు, ప్రాణాధార పరికరాలతో సన్నద్ధంగా ఉండి, అనుభవజ్ఞులైన ఇంటెన్సివిస్టులు, క్రిటికల్ కేర్ సిబ్బంది ఆధ్వర్యంలో అత్యుత్తమ సేవలు అందిస్తోంది.అదనంగా, రేడియాలజీ విభాగం కూడా 24 గంటల పాటు సీటీ , ఎం ఆర్ఐ స్కాన్లు, డిజిటల్ ఎక్స్‌రేలు, అల్ట్రాసౌండ్ వంటి వేగవంతమైన నిర్ధారణ సేవలను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి దీపక్ – కన్సల్టెంట్ క్రిటికల్ కేర్, డాక్టర్ శాలిని కన్సల్టెంట్ క్రిటికల్ కేర్, డాక్టర్ దినేష్ కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్, డాక్టర్ శుష్మ ప్రియాంక కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్, డాక్టర్ శుషాంత్, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ అనిత, మె డికల్ హెడ్, నమ్రత సెంటర్ హెడ్ పాల్గొన్నారు.

## భూపాలపల్లి అభివృద్ధి కాంగ్రెస్‌తో సాధ్యం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కెటిఆర్ కు లేదని, కెటిఆర్ ఓ బచ్చా అని, నేను సర్పంచ్‌గా ఉన్నప్పుడు కెటిఆర్ సెడ్డి తొడదలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మండిపడ్డారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే మాట్లాడారు. భూపాలపల్లి సింగరేణి అభివృద్ధికి అప్పటి సీఎం ఎన్‌టిఆర్ పునాది వేశారని గుర్తు చేశారు. పది సంవత్సరాలలో బి ఆర్ ఎస్ సింగరేణిని నిర్వీర్యం చేసి కార్మికుల హక్కులను కాలరాసిందని అన్నారు. కార్మికుల సొంతింటి కల, ఇన్కమ్ టాక్స్ రద్దు, మెడికల్ బోర్డు ఏర్పాటు లాంటి అనేక సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నానని తెలిపారు.జిల్లా సమగ్ర అభివృద్ధి జరగాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమని ప్రభుత్వము నుండి ఇప్పటికే సుమారు 100 కోట్ల నిధులతో భూపాలపల్లి పట్టణ మౌలిక వసతుల కోసం శంకుస్థాపనలు చేసి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే ఈనెల 11న జరిగే భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డులను అధిక మెజార్టీతో చెయ్యి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ వరద రాజేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శిలు కొరిమి రాజ్ కుమార్, బందు సాయిలు పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, పిప్పాల రాజేందర్ తదితరులున్నారు.

## ఫిర్యాదు బాక్సు ద్వారా అందిన రెండు ఫిర్యాదులు



**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫిర్యాదు బాక్సులను సోమవారం తెరిచి పరిశీలించగా స్థానికుల నుండి వేర్వేరుగా రెండు ఫిర్యాదులు అందినట్లు స్థానిక సర్పంచ్ సరిత తెలిపారు. వాటిలో ఒక ఫిర్యాదులో గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలను నిషేధించాలని, మ కాలనీలో కరెంటు స్తంభం ఏర్పాటు చేయాలని ఫిర్యాదులో కోరినట్లు ఆమె వెల్లడించారు. మద్యం అమ్మకాల విషయంలో గ్రామంలోని కిరాణా దుకాణాల యజమానులతో మాట్లాడి మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించినట్లు తెలిపారు. అలాగే కరెంటు స్తంభం ఏర్పాటు విషయమై విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచ్ సరిత తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు.అంగన్వాడి భవనం కోసం ప్రత్యేక గ్రామసభ నిర్వహించి తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు సంతోష్, తేజస్విని, శ్రీజ, మనక్క, వెంకటేష్, కార్యదర్శి స్వాతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌లో చేరిన సీనియర్ జర్నలిస్టు

**ప్రజాపక్షం/ములుగు :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానిక చెందిన సీనియర్ జర్నలిస్టు బేతి సతీష్ యాదవ్ బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేయర్ బిఆర్ఎస్ పార్టీ వెంకటపూర్ మండలాధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్టీలో చేరారు. ఈ మేరకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మ ణ్ బాబులు సతీష్‌కు కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మ ణ్ బాబు మాట్లాడుతూ రాబోయే రోజులు, బిఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. మేధావులు, వ్యక్తులు బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. గత 15 సంవత్సరాలుగా మీడియాలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేసిన సతీష్ పార్టీలో చేరడం అభినందనీయమని కొనియాడారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సతీష్ కృషి చేయాలని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో మంచి గుర్తింపు ఉన్న సతీష్ తమ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ములుగు జిల్లా కోసం జర్నలిస్టులతో కలిసి బ్రహ్మణపల్లి చెక్‌పోస్ట్ నుండి ములుగు వరకు పాదయాత్ర నిర్వహించిన సతీష్‌కు తమ పార్టీలో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనంతరం వారు సతీష్ సమావేశమై పార్టీ బలోపేతం కోసం భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేష్, పోరిక గోవింద్ నాయక్, సకినాల భవాని, భూక్య జంపన్న, ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి :** కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు విగ్రహం వద్ద ఎఐసిసిటియు నాయకులు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకుడు మాంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ నెల 12న చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య, సోమయ్య, కళింగరాజు, బాబు, సారయ్య, ఎల్లయ్య, శివసాగర్ పాల్గొన్నారు.

## ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పి సిరిశెట్టి సంకీర్త్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఓటర్లను డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హెచ్చరించారు. సోమవారం ఎన్నికల ప్రచారం ముగియడంతో ఎస్పీ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు సైలెన్స్ డేగా పరిగణిస్తామని తెలిపారు. ఈ సమయంలో స్థానికేతరులు, ఓటర్లు కానివారు వెంటనే ప్రాంతాన్ని విడిచి వెళ్లాలని, కాలనీలు, వార్డుల్లో సంచరించరాదని సూచించారు. ఓటర్లను డబ్బు, మద్యం, బహుమతులతో ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.

## గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/కాటారం :** మండల గృహ నిర్మాణ సంఘం నూతన అధ్యక్షనిగా తెప్పల శ్రీనివాస్ రెడ్డిని సోమవారం మండలకేంద్రంలోని నాగులమ్మ దేవస్థానంలో గృహ నిర్మాణ సంఘం నాయకులు నిర్వహించిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు బాపు గౌడ్, పాధ్యక్షునిగా బొమ్మ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా కొట్టె సతీష్,కోశాధికారిగా మారగోని సంతోష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సంఘం ఉన్నతి కోసం వ్యాపారస్థుల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. షాప్ ఓనర్ మరణిస్తే 50 వేలు,షాప్ యజమాని కుటుంబ సభ్యులు మరణిస్తే 10 వేలు సహకారం అందిస్తామని అన్నారు.ప్రతీ ఆదివారం ఒకటే షాపు నిర్వహించేలా సంఘం తరుపున సేవలందించేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు శ్రీనివాస్, రాజు, ఉదయ్, వెంకన్న, తిరుపతి, మోహన్, పాల్గొన్నారు.

## కేంద్రం ఉపాధి హక్కును కాలరాస్తుంది

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హక్కును కాలరాస్తుందని అన్నారు. సోమవారం మండలంలోని కుదురుపల్లి గ్రామంలోని ఉపాదిహామీ పనుల వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేస్తుందని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రమాదకరమైన విధాన మార్పులను తిరస్కరించారు. నూతన చట్టంతో కేంద్రం నిర్ణయించిన మేరకు వేతనాలు ఉంటాయనిగతంలో సనులకు సంబందించి వేతనాలు 100 శాతం కేంద్రం నుండి వచ్చేని అన్నారు. 60 శాతం కేంద్రం నుండి నిధులు వస్తాయని 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సిన పరిస్థితి ఏర్పడడంతో రాష్ట్రాల పై పడుతున్న అధిక భారంతో నిధుల మంజూరులో జాప్యం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమురాజి యశోద, వార్డు సభ్యులు సోయం శశికాంత్‌చ మాదరి మధుకర్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని సర్పంచ్ మేకల శంకరమ్మ అన్నారు. సోమవారం మండలంలోని సూరారం గ్రామంలో ఎస్టీ నాయకపోడు కుల దైవం లక్ష్మి దేవర బోనాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బాజా బజంత్రీలు, ఆటపాటలతో రంగరంగ వైభవంగా పోతరాజులను గంగస్నానం చేయించి భక్తి శ్రద్ధలతో బోనాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మేకల శంకరమ్మ మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి మల్లారపు ఆశాలు, ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్‌ముల్కల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మద్క ప్రతాప్ రెడ్డి,గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూధన్ అన్నారు. సోమవారం గ్రామ పంచాయితి పరిధిలోని నిండిపోయిన డ్రైనేజీలను శుభ్రం చేయించారు. విద్యుత్ స్తంబాలకు బల్బులు ఏర్పాటు చేయించారు. గ్రామంలో శుభ్రతను పాటించాలన్నారు. నివాసం ఉంటే చుట్టు ప్రాంతంలో ఎటువంటి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పూజలు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రం లోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో సౌత్ ఈస్ట్రన్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్ బిలాస్పూర్ చతిస్గడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అశుతోష్ పాండే స్వామివారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటగుళ్ళు ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకటలక్ష్మి నరసింహారావు తో కలిసి కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గణపతి, నందీశ్వరుడు గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ ఉన్నారు.

## కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జనరల్ అబ్జర్వర్ నర్సింహారెడ్డి సమక్షంలో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్హాల్లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. జనగామ మున్సిపాలిటీకి సంబంధించి 26 పోలింగ్ లొకేషన్లకు 28 మంది, ఘనపూర్కు సంబంధించి 7 లొకేషన్లకు 9 మంది మైక్రో అబ్జర్వర్లను కూడా ర్యాండమైజేషన్ ద్వారా కెటాయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, నోడల్ అధికారి, మాతృ నాయక్, గౌతమ్ పాల్గొన్నారు.

## గో ఆధారిత సేంద్రియ వ్యవసాయ రైతు భూర ముక్తీశ్వర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన భూర ముక్తీశ్వర్ కు మహర్షి గోశాల చింత గట్టు హనుమకొండ వారి అద్వర్యంలో సజ్జన రమేష్ గురుజీ గారి అద్యక్షన తెలంగాణ గోశాలల సేవాసమితి చైర్మన్ విజయరామ్ గారి చేతుల మీదుగా ఘనంగా గోపోషకులు, గో ఆధారిత వ్యవసాయం చేస్తు తనతో పాటు తోటి రైతులకు ఆదర్శంగా నిలిచిన యువరైతు గత కొన్ని సంవత్సరాలుగా దేశి రకాలైన నవర, రక్తశాలి, మాపిల్లై సాంబ వంటి దేశ వాలి వరి విత్తనాలు, దేశవాలి కురగాయలు, సౌభాగ్య మోడల్ ను అవలంబిస్తున్న యువరైతును తెలంగాణ గోశాల సేవా సమితికి, మహర్షి గోశాల వారి అద్వర్యం యువరైతును ఘనంగా సన్మానించారు.

## కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి



**ప్రజాపక్షం/పరకాల :** కాంగ్రెస్కు గుణపాఠం కలగాలంటే మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పరకాల ప్రజలను కోరారు. సోమవారం పరకాల పట్టణంలోని నిర్వహించిన రోడ్ షోలో ఆయన స్థానిక ఎమ్మెల్యే తో కలిసి మాట్లాడారు. గత 26 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని గెలుపొందిని విమర్శించారు. ఆరు గ్యారెంటీలతోపాటు సుమారు 4 వందల హామీలు ఇవ్వడం జరిగిందని వాటిని ఎప్పుడూ అమలు చేస్తారో పరకాల మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ వాళ్ళని నిలదీయాలని కోరారు. ఇంటికి వచ్చిన కాంగ్రెస్ వాళ్ళను కడప బైటే ఉంచి హామీల అమలులో ఎందుకు విఫలమయ్యారు చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికల సమయంలో పరకాల ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఇప్పటివరకు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద పరకాల అభివృద్ధి కోసం ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకోవచ్చారని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిందని గుర్తు చేసుకోవాలన్నారు. పరకాల రెవెన్యూ డివిజన్ 100 పడకల ఆసుపత్రి పాలిటెక్నిక్ కాలేజీ డిగ్రీ కాలేజీ వలేనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణంలోని 22 ఆర్డర్లకు సంబంధించిన అభ్యర్థులు వారి వారి మద్దతు ధరలతో కలిసి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లను హెచ్చరించిన సూపర్వైజర్ శ్రీదేవి



**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలోని అంగన్వాడి మూడవ సెంటర్ టీచర్ శీలం సరిత, నాలు గవ సెంటర్ మంజులలు విధులు నిర్వర్తిస్తున్నారు. మూడవ సెంటర్ లో పది మంది పిల్లలు ఉండగా.. ఒకరు కూడా హాజరు కాలేదు. నాలుగవ సెంటర్ లో ఎనిమిది మంది పిల్లలు ఉండగా ఇద్దరు పిల్లలు హాజరయ్యారు.స్థానికుల సమాచారం మేరకు.. అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీలు సమయ పాలన పాటించడం లేదని వెల్లడిం చారు. సమయం ప్రకారం సెంటర్ లు తీయకపోవడంతో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని పలువురు ఆరోపిస్తున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు అందించే పోషకాహారంలో లోపాలు ఉండడంతో అనారోగ్యం పాలవుతున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆహారం విష యంలో నాణ్యత, పరిశుభ్రత పాటించి, పిల్లల ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై సూపర్వైజర్ శ్రీదేవి అంగన్వాడి 3,4 సెంటర్లను సందర్శించి మాట్లాడుతూ అంగన్వాడి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని టీచర్లకు ఆయాలకు సూచించామని 4వ అంగన్వాడి సెంటర్ టీచర్ తన వ్యక్తిగత అవసరాల దృష్ట్యా ఇంటికి వెళ్లినట్లు తెలుపగా అనుమతి లేకుండా అంగన్వాడి సెంటర్ సమయంలో ఎటు వెళ్ల కూడదని ఇటువంటి సంఘటన మళ్లీ పునరావృతం కాకూడదని హెచ్చరించినట్లు తెలిపారు. ఈ కథనంపై పలువురు ప్రజాపక్షం దినపత్రికకు అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన సీనియర్ జర్నలిస్ట్ బేతి సతీష్



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బేతి సతీష్ యాదవ్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్టీ లో చేరారు. ఈ మేరకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బి.ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మ ణ్ బాబు లు సతీష్ కి కండువా కప్పి బి. ఆర్. ఎస్ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బి. ఆర్. ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మ ణ్ బాబు మాట్లాడుతూ రాబోయే రోజులు బీఆర్ ఎస్ పార్టీయేనని అన్నారు. మేధావులు, వక్తలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. గత 15 సంవత్సరాలుగా మీడియా లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేసిన సతీష్ పార్టీలో చేరడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేష్, పోరిక గోవింద్ నాయక్, పోరిక హర్జి నాయక్, ఆషాడపు దేవేందర్, ఎండి అలీ మియా, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనం విజయవంతంగా ముగింపు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మేరా యువ భారత్ – వరంగల్, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల అంతర్రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమం ఈ నెల 5 నుంచి 9 వరకు హనుమకొండ బాల సముద్రంలోని యూత్ హాస్టల్‌లో విజయవంతంగా జరిగింది.సోమవారం నిర్వహించిన ముగింపు సమావేశానికి వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ అంతర్రాష్ట్ర సమ్మేళనంలో కేరళ రాష్ట్రానికి చెందిన 37 మంది యువతీయువకులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను అవగాహన చేసుకోవడం, చారిత్రక ప్రదేశాల సందర్శన ద్వారా వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవడం, ఇతర రాష్ట్రాల యువత తమ సంస్కృతిసంప్రదాయాలను స్థానిక యువతకు పరిచయం చేయడం, జాతీయ సమైక్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి.ఈ సందర్భంగా కమిషనర్ చాహత్ బాజ్పాయ్ మాట్లాడుతూ విభిన్న మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన భారతదేశంలో యువత దేశభక్తి భావంతో జాతీయ సమైక్యతను బలోపేతం చేస్తూ ముందుకు సాగాలని అన్నారు. యువత నైతిక విలువలను నేర్చుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా సేవ రంగాలపై కూడా యువత దృష్టి సారించాలని చెప్పారు. విద్యా, వైద్య రంగాల్లో యువత మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. యువతకు సర్టిఫికెట్లు మరియు మెమొంటోలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ – వరంగల్ ఉప సంచాలకులు చింతల అన్వేష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపెల్లి మధు, సూపరింటెండెంట్ దేవి లాల్, ఖమ్మం సూపరింటెండెంట్ భాను, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం

**ప్రజాపక్షం/వేలేరు :** ఈనెల 15 న జరుగనున్న మహాశివరాత్రి వేడుకల సంధర్భంగా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయంలో జరుగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకల వాల్ పోస్టరును స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి సోమవారం హనుమకొండలోని తన నివాసంతో ఆలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు ఆద్వర్యంలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి,ఆలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు,అర్చకులు మహేశ్‌శర్మ,సిబ్బంది సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి

**ప్రజాపక్షం/పరకాల:** పరకాల మున్సిపాలిటీ ధర్మసమాజ్ పార్టీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గడ్డం ఝాన్సీ సుమన్ పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. పరకాల పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని,మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో గడ్డం సుమన్, శివకుమార్, విశ్వనాథం, మధుసూదన్, రాజు, సతీష్, వెంకటయ్య, ఆంజనేయ స్వామి, గడ్డం రాజమ్మ, దాదాపు 30 మంది కాంగ్రెస్ లోకి చేరారు.

## మున్సిపల్ ఓటర్లు అధికార కాంగ్రెస్‌కే పట్టం కట్టాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జనగామ మున్సిపాలిటీలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ జనగామ ప్రజలకు పిలుపునిచ్చారు. అధికార కాంగ్రెస్‌తోనే పట్టణానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలను అమలుచేసి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల జీవితాలలో చిరునవ్వులు నింపిందన్నారు. జనగామ మున్సిపాలిటీలో ఈ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగాలంటే ప్రతాపరెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి సారధ్యంతో కాంగ్రెస్ జెండా ఎగరేయాల్సిన అవసరం ఉందన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రానికి చెందిన బొజ్జ స్వామి ఇటీవల మృతిచెందగా పట్టపూరి భాగ్యలక్ష్మి దాస్ దంపతులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్టపూరి విజయ్‌గౌడ్, కాట కుమార్, మారపల్లి బాబు, పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధనకే విజయోస్తూ 2.0

**ప్రజాపక్షం/జనగామ :** ఉత్తమ ఫలితాల సాధన కోసమే విజయోస్తూ 2.0 తీసుకోవడం జరిగిందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. విద్యతోనే భవిష్యత్తు బంగారు బాటలు వేయొచ్చని, అందులో భాగంగా విద్యార్థులను తీర్చిదిద్ది ఫలితాల్లో జనగామను మొదటి స్థానంలో నిలపడమే విజయోస్తూ 2.0 లక్ష్యమన్నారు. సోమవారం జనగామ పట్టణంలోని స్టేషన్‌రోడ్డులోని పాఠశాలలో విజయోస్తు 2.0 స్టడి మెటీరియల్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అందరికి విజయోస్తు 2.0 అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ధిష్టమైన టైమ్‌టేబుల్‌ను రూపొందించుకొని దానిక అనుగుణంగా క్రమశిక్షణతో అధ్యయం చేయాలన్నారు. విధ్యతో సమానమైన సంపద విశ్వంలో మరొకటి లేదన్నారు. విద్యార్థులకు 10వ తరగతి అత్యంత కీలకమైన మైలురాయి అని, వార్షిక పరీక్షలు ఉత్తమంగా రాసి బంగారు భవిష్యత్తుకు స్పష్టమైన పునాదులువేసుకోవాలన్నారు. పరీక్షలు అంటే భయం లేకుండా నమ్మకం క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే విఇజయం మీ సొంతం అవుతుందన్నారు. సెల్ ఫోన్లు, టివిల వంటివిఇ ఏకాగ్రతను దెబ్బతీసేందుకు వీలు ఉన్నందున వాటినికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, హెచ్‌ఎం నర్సింహరెడ్డి, జిసిడిఓ గౌషియాబేగం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌పై తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

**ప్రజాపక్షం/తొర్రూరు :** బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా, యూత్ కమిటీల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, కాంగరెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్‌లు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ సభలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిపై వ్యాఖ్యలు చేసిన కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని ఎస్ఐ ఉపేందర్‌ను కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి పరువు దిగజారేలా మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదన్నారు. కేటీఆర్‌పై పలు శిక్షల కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, సర్పంచ్‌లు మైపాషా, రమేశ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్‌యాదవ్, యూత్ నాయకులు హరికృష్ణ, పట్టణ మహిళా నాయకులు జమున సోమన్న, వెలుగు మహేశ్వరి, యశోద, రాణి, తదితరులు పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా : సజ్జా దుర్గా ప్రసాద్

**ప్రజాపక్షం/జనగామ :** ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని జనగామ మున్సిపాల్టి ఒకటవ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి సజ్జా దుర్గా ప్రసాద్ ఓటర్లకు విజ్ఞప్తిత చేశారు. సోమవారం చివరి రోజు కావడంతో భారీ ర్యాలీ నిర్వయించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్, రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వయించారు. ఈ సందర్భంగా సజ్జా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఒకటవ వార్డు పేదల వార్డు అని ఇక్కడ అనేక మంది దళిత, గిరిజనులే ఉంటారన్నారు. ఈ వార్డు ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో పనిచేసిన వారు వార్డు సమస్యలు పట్టించుకోకపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, మురుగు కాల్వలు లేక దుర్గంద భరితంగా ఉందన్నారు. రోడ్లు వేయాల్సి ఉందన్నారు. అందుకే తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో వార్డు ఇంఛార్జ్, యశ్వంతాపూర్ సర్పంచ్ బొల్ల సంపత్, వార్డు అధ్యక్షులు తాళ్లపెల్లి సురేష్, మోతే ఐలయ్య, కన్నారపు ఉపేందర్, జయరాజు, రాజేందర్, ప్రవీన్, తాళ్లపెల్లి ఎల్లేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# మహా శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహా శివరాత్రి ఉత్సవాల్లో కాళేశ్వరం క్షేత్రానికి తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో ఈ నెల 15 న జరుగనున్న మహా శివరాత్రి సందర్భంగా కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆధ్వర్యంలో సోమవారం కాళేశ్వరం దేవస్థానం సమావేశం హాలులో మహా శివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టే నిర్వహణ ఏర్పాట్ల గురించి శాఖల వారిగా అడిగి తెలుసుకున్నారు. అనంతర సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ మాట్లాడుతూ, మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి భారీ సంఖ్యలో తరలి వచ్చే భక్తులకు తాగునీరు, వైద్యసేవలు,పారిశుధ్యం, విద్యుత్ సరాఫరా, భద్రత తదితర అంశాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో కలిసి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా అలసత్వం పాటించకుండా ముందస్తుగా ఏర్పాట్ల పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

**మహా శివరాత్రి గోడ పోస్టర్ ఆవిష్కరణ**

మహా శివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం అనంతరం ఆయా అధికారులతో కలిసి కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ కాళేశ్వరం క్షేత్రంలో జరుగనున్న మహా శివరాత్రి ఉత్సవాల గోడ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, ఆలయ ఈఓ మహేష్, కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, పలు శాఖల అధికారులు, మహాదేవపూర్ సిఐ వేంకటేశ్వర్లు, స్థానిక ఎస్ఐ తమాషా రెడ్డి తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మూడో విడత ర్యాండమైజెషన్ పూర్తి: కలెక్టర్

**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల పురపాలక ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ను సోమవారం పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు కె. శివ కుమార్ నాయుడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సమక్షంలో ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు.పరకాల పురపాలక సంఘంలో 22వార్డులకు ఈ నెల 11న ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఎన్నికల విధులను నిర్వర్తించే పోలింగ్, అదనపు పోలింగ్ అధికారులు, ఓపీవోల ఆయా వార్డులకు ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.22 వార్డులకు 44 పోలింగ్ కేంద్రాలు ఉండగా 44మంది పోలింగ్ అధికారులు, అదనంగా తొమ్మిది మంది (ఇరవై శాతం )మొత్తంగా 53మంది, అదనపు పోలింగ్ అధికారులు 44 మంది (ఇరవై శాతం) అదనంగా కలిపి 53మంది, ఓపీవోలు 132 మంది, అదనంగా ఇరవై శాతం కలిపి 158మంది, అదేవిధంగా రిజర్వు సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు చేశారు.ఈ సందర్భంగా పరకాల పురపాలక కమిషనర్ అంజయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఉద్యోగావకాశం

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంతో పాటు పరిసర గ్రామాల గ్రామీణ ప్రాంత పేద, నిరుద్యోగ యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో గొప్ప అవకాశం లభించింది. కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న డిడియు.జికెవై పథకం, రాష్ట్ర ప్రభుత్వ ఇజిఎమ్ఎమ్ శాఖ సహకారంతో SATYAM SKILL DEVELOPMENT PVI. LTD ఆధ్వర్యంలో ఉచిత శిక్షణతో పాటు, ప్రయివేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించనున్నారు. ఈ శిక్షణలో రిటైల్ రంగంలో మర్చెంట్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ కోర్సుతో పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణ స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించనున్నారు. మూడు నెలల శిక్షణ కాలంలో, శిక్షణ పూర్తయ్యా ప్రముఖ పెద్ద కంపెనీలలో ఉద్యోగం కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. దీనికి ఎలాంటి ఫీజు అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఈ అవకాశాలు మైనార్టీలు, ఎస్‌సి, ఎస్టి, బిసి వర్గాలకు మాత్రమే వర్తిస్తాయని తెలిపారు. ఇంటర్ పాస్ అయి ఉద్యోగం లేకున్న వారు, డిగ్రీ పూర్తి కాకపోయిన ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9440578136 సత్యం కంప్యూటర్స్, వరంగల్ నిర్వాహకులను సంప్రదించాలని సూచించారు.




# 11న ములుగు మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సెలవు: కలెక్టర్

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు గాను 11వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున స్థానిక సెలవుగా ప్రకటిస్తూ ములుగు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం కలెక్టర్‌కు కల్పించబడిన అధికారాల మేరకు ములుగు మున్సిపాలిటీలో పోలింగ్ జరిగే 11వ తేదీన ప్రభుత్వ సంస్థల ఉద్యోగులకు, సాధారణ సెలవు, ఎన్నికల ప్రాంతంలో ఉన్న షాపులు సంస్థలు ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే ప్రభుత్వ భవనాల విద్యాసంస్థల భవనాలకు ఈ నెల 10వ తేదీన పోలింగ్‌కు ముందు రోజు 11వ తేదీన పోలింగ్ రోజు, 13వ తేదీ ఓట్ల లెక్కింపు తేదీల్లో సెలవును ప్రకటించినట్లు పేర్కొన్నారు. కావున ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# మూడవ ర్యాండమైజేషన్ పక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/ములుగు:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు జనరల్ అబ్జర్వర్ ఈ గంగాధర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పక్రియ చేపట్టగా అదనపు కలెక్టర్ జనరల్ అబ్జర్వర్‌లు దానిని నిశితంగా పరిశీలించారు ములుగు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వర్తించేందుకు మూడవ ర్యాండమైజేషన్ ద్వారా మొత్తం 20మంది ప్రిసైడింగ్ అధికారులు 60 మంది ఇతర పోలింగ్ అధికారులను కేటాయించారు. అదేవిధంగా 20 శాతం రిజర్వ్ సిబ్బందిని కూడా ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు పోలింగ్ పక్రియను పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు స్థానికేతర సిబ్బందిని పోలింగ్ సిబ్బందిని విధుల కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ ఈడిఎం దేవేందర్ పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్నికల ప్రచారం... చివరిరోజు అభ్యర్థుల జోరు

**కేసముద్రం/ప్రచారం:** కేసముద్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారం ప్రశాంతంగా ముగిసింది. చివరిరోజు కావడంతో రాజకీయ పార్టీల అభ్యర్థులు బైక్ ర్యాలీలు, ఇంటింటి ప్రచారంలో రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం నిర్వహించారు. ఎవరికి వారు తమ తమ శక్తులను ఒడ్డి ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు. గెలిపిస్తే చేపట్టే అభివృద్ధి హామీలను తెలియజేస్తూ తమ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిపైనే కాంగ్రెస్ అభ్యర్థులు ఆశలు పెట్టుకోగా, కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, గతంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులు పార్టీల అగ్రనాయకులతో విస్తృత ప్రచారం చేశారు. గెలుపు తమదేనంటూ ఎవరికి వారు ధీమా వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 11 ఎన్నికలు జరిగి, 13న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# గుండెపోటుతో టీచర్ మృతి

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చంద్రుగూడెం ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బీజ్జ సంపత్ కుమార్(42) తన స్వగ్రామమైన మట్టెవాడ నుండి పాఠశాలకు వెళుతున్న క్రమంలో గుండెపోటు సంభవించి అక్కడికక్కడే మృతి చెందాడు మృతిడికి భార్య ఒక కుమార్తె ఉంది. బిజ్జ సంపత్ కమార్ మృతితో మట్టెవాడ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కెసిఆర్ నాయకత్వమే కావాలి

**ప్రజాపక్షం/గూడూరు:** మళ్లీ కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారని అందుకే పార్టీకి విడిచి వెళ్లిన నాయకలు తిరిగి గులాబి గూటికి చేరుతున్నారని మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ఊట్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ లింగాల శ్రీరాములు బిజెపి పార్టీకి రాజీనామా చేసి మాజీ జెడ్పిటిసి మహమ్మద్ ఖాసీం ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈసందర్బంగా మానుకోట క్యాంప్ కార్యాలయంలో శంకర్ నాయక్ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.సందర్బంగా ఆయన మాట్లాడుతూ మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రాబోతుందని అందుకే పార్టీ విడిచి వెళ్లిన వారు తిరిగి సోంతగూటికి చేరుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో సీతానాగరం మాజీ ఎంపిటిసి దేశిగి మన్మోహన్ రెడ్డి మండల నాయకలు రమేష్ భాష్పాక నవీన్ కుమార్ సభావత్ విజయేందర్ ప్రవీణ్ నరసింహ హరి పాల్గోన్నారు.

# భూగర్భజలాలను పరిరక్షించాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** స్థిరమైన వ్యవసాయాభివృద్ధి కోసం సోక్ పిట్ల ఏర్పాటు అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జనగామలో వివిధ రైతు పొలాలలో ఎర్త్ ఆగర్ యంత్రం ద్వారా సోక్ పిట్లు తవ్వే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ వ్యవసాయ కార్యకలాపాల సమయంలో ఉపయోగించిన అదనపు నీరు, వర్షపు నీరు పొలాలలో నిల్వ కాకుండా నేలలోకి జీర్ణమయ్యే విధంగా సోక్ పిట్లు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, వ్యవసాయ శాఖ అదికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో ముగిసిన మున్సిపల్ ప్రచారం

## ప్రచారానికి తెర- ప్రలోభాలకు ఎర

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాల మున్సిపాల్టీలకు ఈనెల 11న జరుగనున్న ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5గంటలకు తెరపడింది. గత ఆరు రోజులుగా మున్సిపల్ ఎన్నికలు జరిగిన పట్టణాల్లో ప్రధాన పార్టీలు తమ ప్రచారాన్ని హోరెత్తించాయి. జిల్లాలో బిఆర్ఎస్, కాంగ్రెస్. బిజెపి. సిపిఐ, సిపిఎం అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. వీరితో పాటు బిఎస్పి, ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ రెబెల్స్, స్వతంత్ర అభ్యర్థులు తమ ప్రచారాన్ని హోరెత్తించారు. వివిధ పార్టీల అభ్యర్థులు డప్పు చప్పుల్లతో పాదయాత్ర , ఇంటింటీ ప్రచారం, కార్నర్ మీటింగ్స్, ప్రచార సభల ద్వారా వినూత్న రీతిలో ప్రచారాన్ని నిర్వహించి తమకు ఓటు వేయాలని ఓటర్ల ను అభ్యర్థించారు. జిల్లాలో గజ్వేల్, దుబ్బాక. హుస్నాబాద్‌లో 20 వార్డుల చొప్పున 60 వార్డులు, చే ర్యాలలో 12 వార్డులతో కలసి 72 వార్డులకు 323 మంది అభ్యర్థులు పోటీపడుతూ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. హుస్నాబాద్ మున్సిపాలీటీకి రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మకాం వేసి జోరుగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అలాగే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సైతం ఒక రోజు కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్ అన్నితానై ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. గజ్వేల్, దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతుగా మాజీ మంత్రి హరీష్‌రావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను విస్మరించటం, కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న మోసాలను ఎండగట్టారు. దుబ్బాకలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, గజ్వేల్‌లో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, నియోజకవర్గం ఇంచార్జీ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. చేర్యాలలో ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్‌రెడ్డి , సిద్దిపేట బిఆర్ఎస్‌నేత ఎలు రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు విస్తృతంగా ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. మంత్రి వివేక్‌వెంకటస్వామి దుబ్బాక, గజ్వేల్‌లో మంత్రి అజారొద్దీన్‌లు ప్రచారాన్ని నిర్వహించారు. చేర్యాల మున్సిపాల్టీలో మంత్రి సీతక్క , ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి ఒక్కరోజు ప్రచారం నిర్వహించారు. జిల్లాలో బిజెపికి మద్దతుగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దుబ్బాక, గజ్వేల్‌లో ఎంపిలు అరవింద్, ఈటేల రాజేందర్ ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్‌లో బండి సంజయ్ బిజెపికి మద్దతుగా ప్రచారం నిర్వహించిచేతులు దులుపుకున్నారు. ఎంపి రఘునందన్‌రావు దు బ్బాకలో మకాం వేసి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు చేర్యాల మున్సిపాల్టీ వైపు బడా బిజెపి నేతలు ఎవ్వరు కన్నెత్తి చూడలేదు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు సైతం తామేమి తక్కువ కాదన్న రీతిలో ప్రచారాన్ని హోరెత్తించారు. చివరిరోజు సోమవారం ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నేతలు ర్యాలీలు, పాదయాత్రలు, బైక్ ర్యాలీతో తమ ప్రచారానిన హోరెత్తించారు. దుబ్బాకలో మాజీ మంత్రి హరీష్‌రావు కార్నర్ మీటింగ్, చేర్యాలలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి భారీ ర్యాలీతో ప్రచారాన్ని నిర్వహించారు.

**ప్రచారానికి తెర– ప్రలోభాలకు ఎర**

సిద్దిపేట జిల్లాలో నాలుగు మున్సిపాల్టీలో సోమవారం సాయత్రం ప్రచారానికి తెరపడటంతో ప్రలోభాలకు తెరలేపారు. ముఖ్యంగా కుల సంఘాల నేతలను, ఓటర్లను మందు,విందు, దావత్‌లతో ఓటర్లకు ఎరవేస్తున్నారు. అలాగే ఓటర్లకు సైతం మద్యంతోపాటు డబ్బులు పంపిణి చేసేందుకు రంగం సిద్ధం చేశారు. మున్సిపాల్టీలో ప్రధాన పార్టీలు వేయి రూపాయల నుండి 5వేల వరకు ఓటర్లకు పంపిణీ చేస్తున్నారు. పోలీసులు డబ్బులు మద్యం పంచకుండ గట్టిబందోబస్తును ఏర్పాటు చేసినప్పటికి ప్రధాన పార్టీల నేతలు పకడ్బందీగా ఓటర్లను నేరుగా కలసి మద్యం, డబ్బులు పంపిణీ చేస్తున్నారు. ముఖ్యంగా హుస్నాబాద్‌లో కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య ప్రధాన పోటీ ఉండగా, గజ్వేల్‌లో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, దుబ్బాకలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. చేర్యాలలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య తీవ్రమైన పోటీ నెలకుంది. ఓటర్లు ఏ పార్టీకి మద్దతు నిలిచి మున్సిపాలీటీ పీఠం కట్టబెడుతారో తెలుసుకునేందుకు మరికొన్ని రోజులు వేచిచూడాల్సిందే

# కారు బైకు ఢీ: ఒకరికి గాయాలు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** జెడచెరువు తండా కు చెందిన రమావత్ రాజు తండ్రి భోజ్య, వయసు 55 సం॥ సోమవారం రోజున మధ్యాహ్నం సమయంలో నిజాంపేటలోని వ్యవసాయ మార్కెట్ కమాన్ వద్ద మోటార్ సైకిల్ పై రోడ్డు దాటుచుండగా, రామాయంపేట వైపు నుండి వచ్చిన ఎర్టిక కారు,మరో కారును అతివేగంగా, అజాగ్రత్తగా రాజు నడుపుతున్న మోటార్ సైకిల్ ను ఢీ కొట్టగా రాజు ఎడమ కాలుకు తీవ్రగాయం,, వెనుకాల కూర్చున్న హుకుంరాం అనే వ్యక్తికి స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 అంబులెన్సు సహాయంతో సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ కు చికిత్స కోసం తరలించినట్లు, రాజు కుటుంబికులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంపేట హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ తెలిపినారు.

# పేకాట స్థావరంపై దాడి

**ప్రజాపక్షం/పాపన్నపేట :** అటవీ ప్రాంతంలో పేకాట స్థావరం పై పాపన్నపేట ఎస్ఐ, స్పెషల్ పోలీసులు దాడి చేసి రూ.13 వేల నాలుగు వందలు జప్తు చేసి పేకాట రాయుళ్ళ పై కేసు నమోదు చేసినట్లు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం అటవీ ప్రాంతంలో శంకరంపేట మండలం లోని చందంపేట గ్రామానికి చెందిన ఇరువురు తోపాటు అన్నారం గ్రామానికి చెందిన మరొకరు కలసి పేకాట ఆడుతున్నారన్న విశ్వాసనియ సమాచారం మేరకు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ స్పెషల్ పోలీసులు దాడి చేసి 13 వేల నాలుగు వందల రూపాయల తోపాటు ముగ్గురిని అదుపులోకి తీసుకొని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యుత్ షాక్ తో రైతుకు గాయాలు

## రోడ్డుపై బైఠాయించి గ్రామస్తుల ధర్నా



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ట్రాన్స్ఫార్మర్ మరమ్మతుల విషయంలో అధికారుల నిర్లక్ష్యం ఒక రైతు ప్రాణాల మీదకు తెచ్చింది. రజాక్ పల్లి గ్రామానికి చెందిన వోజ్జ పరశురాములు విద్యుత్ షాక్ కు గురవడంతో రెండు చేతులు కాలిపోయాయి. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి 6 నుంచి 10వ తరగతి చదువుతున్నటువంటి సుమారు 400 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. డాక్టర్ సంగీత మెడికల్ ఆఫీసర్ తూప్రాన్, సహాయకులు జివిఆర్ కుమార్ లు పాల్గొని విద్యార్థులకు కంటి పరీక్షలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సుమారు 50 మంది విద్యార్థులు దృష్టిలోపాలున్న వారిగా గుర్తించి వీరికి ఉచితంగా కంటి అద్దాలు పంపించేస్తామన్నారు. ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి రోజు స్నానం చేయడం, భోజనం చేసే ముందు చేతులు శుభ్రంచేససుకోవాలని, మనం నివసించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, నర్సింహా రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సాఫీగా జరగాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం /మెదక్ :** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మెదక్ జిల్లాలో సాఫీగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ ఎన్నికల అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగనున్న నాలుగు మున్సిపాలిటీ ఎన్నికలు సాఫీగా జరగాలన్నారు. ఏవైనా ఎన్నికల నిర్వహణ పనులు పూర్తి కాకపోతే ఈ రోజు పూర్తి చేసి, రేపు ఉదయం 9 గంటల వరకు ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాంలో రిపోర్ట్ చేయాలన్నారు. ఆర్వోలు, జోనల్ అధికారులు ఎన్నికల వస్తూ సామాగ్రిని పరిశీలించుకొని, పోలీస్ సంబంధిత ఎస్కార్ట్ వాహనం తో పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ అధికారులని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం నియమాలను అనుసరించి పత్రాలను నింపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# ఆలోచించండి.. ఆశీర్వదించండి.. గెలిపించండి

## జనసేన అభ్యర్థి కృష్ణవేణి యాదగిరిని



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** 11వ వార్డు ప్రజల ఆశీర్వాదంతో.. ఆత్మ విశ్వాసంతో.. నమ్మకంగా.... మీ ఇంటి ఆడబిడ్డగా.. మీ ముందుకు మన వార్డు అభివృద్ధి కోసం జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్, గుర్తు కౌన్సిలర్ అభ్యర్థిగా, 11వ వార్డు ప్రజల శ్రేయస్సు కొరకు మరియు యువత చైతన్య స్ఫూర్తికి ఆదర్శప్రాయం కావాలని ఆకాంక్షిస్తున్నాను. 11వ వార్డు కౌన్సిలర్ గా జనసేన పార్టీ గాజు గ్లాస్ గుర్తు అభ్యర్థిగా ఒక్క సారి నన్ను గెలిపించండి. 11వ వార్డు అభివృద్ధి కోసం నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. ఫిబ్రవరి 11వ తేదీ మున్సిపాలిటీ ఎన్నికలలో జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్ గుర్తుకు 4 నంబర్ పైన ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# సిపిఐ పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం..

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్



**ప్రజాపక్షం/చేర్యాల :** సిపిఐ నిర్వహిస్తున్న ప్రజా పోరాటాల ద్వారానే అనేక సమస్యలు పరిష్కారమవుతున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా సోమవారం 11వ వార్డు సిపిఐ బలపరిచిన అభ్యర్థి రామగళ్ళ నరేస్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతుడు సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నాడని ఆశీర్వదించి కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య,నంగి కనుకయ్య,సుంకోజు రజిత,ముస్త్యాల కనకబాబు,సురేందర్,మల్లేశం,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** జాతీయ ఉపాధి హామీ పథకం పనులను సోమవారం ఎంపిడివొ వేద ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండు, వార్డ్ మెంబర్లు పంచాయతి కార్యదర్శి ప్రభాకర్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ప్రజాపక్షం/టేక్మాల్ :** మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యను బోధించి సుపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. కలెక్టర్ గా వై.శ్రీకాంత్ డిఇఒ గా అస్మా బేగం, ఎంఈఓ గా ఎన్.సిరి, ప్రధాన ఉపానోధ్యాయులుగా యం.వైష్ణవి మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో సుజాత మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు స్వప్న ఉపాధ్యాయులు కృష్ణ, అశోక్, లతా, మహమ్మద్ పాషా, దశరథ్, నాగరాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం/చేర్యాల :** సిపిఐ నిర్వహిస్తున్న ప్రజా పోరాటాల ద్వారానే అనేక సమస్యలు పరిష్కారమవుతున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా సోమవారం 11వ వార్డు సిపిఐ బలపరిచిన అభ్యర్థి రామగళ్ళ నరేస్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతుడు సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నాడని ఆశీర్వదించి కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూ మయ్య, కనుకయ్య, పాల్గొన్నారు.

## సిఎం క్రీడా కప్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** డివిజన్ స్థాయి సిఎం కప్ క్రీడా పోటీల్లో జగదేవ్‌పూర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. గజ్వేల్‌లోని ఎడ్యుకేషనల్ హబ్‌లో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిఎం కప్ పోటీల్లో జగదేవ్‌పూర్ శ్రీ చైతన్య సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీలో ప్రథమ స్థానం సాధించారు. వీరు జిల్లా లెవెల్‌లో జరిగే పైనల్స్ కబడ్డీ పోటీలకు అర్హత సాధించారు. ప్రథమ స్థానం సాధించిన జట్టును స్పోర్ట్స్ అతారిటి, పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం సద్వినియోగం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రమైన బచ్చన్నపేటలో మంగళవారం (నేడు) ఉదయం 8 గంలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ అల్వాల నర్సింగరావు తెలిపారు. ఎన్ఆర్ఐల సహకారంతో వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీకి చెందిన సీనియర్ నేత్రవైద్య నిపుణులు గుండేటి గణేష్ ఆధ్వర్యంలో శిభిరం కొనసాగనుంది. పరీక్షల అనంతరం శుక్లాల వ్యాధి ఉన్నట్లు గుర్తించిన వారికి హైదరాబాద్‌లోని ప్రముఖ నేత్రాలయం హాస్పిటల్‌లో ఉచితంగా శస్త్రచికిత్స చేయి స్తారు. శిబిరానికి వచ్చేవారు తమ ఆధార్ కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్ ప్రతులు, ఫోన్ నంబర్‌ను వెంట తీసుకురావాలన్నారు. బచ్చ న్నపే ట గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.

## ప్రభుత్వాన్ని నడుప చేతగాకనే కెసిఆర్‌పై బూతులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రభుత్వాన్ని నడుప చేతకాని ముఖ్యమంత్రికి కేసీఆర్‌ను తిట్టుడు ఒక్కడే ఎరుకని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ మండిపడ్డారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం కార్నర్ మీటింగ్ లో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో నివ్వుఎక్కడున్నావని, సంగరేణి కార్మికుల తెలంగాణ ఉద్యమ సమ్మెతో బొగ్గు తీసుడు ఆపివేసి 5 రాష్ట్రాల్లో కరెంటు తయారు ఆగిపోవుటకు కారణమైన్నాడు రేవంతరెడ్డి ఎక్కడనున్నాడని, చంద్రబాబు సంచులు పట్టుకొని ఎమ్మెల్యేలను కొనడానికి బ్రోకర్ పనులు చేస్తాండని, ఇయ్యాల లక్కీ డ్రాల సిఎం అయ్యి కెసీఆర్‌ను తిడుతావాని అన్నారు. రెండేండ్లలో రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుడు కాయమని కెసీఆర్‌ను తిడితే పాతాలాన దాక్కున్నాఇడిచి పెట్టమని అన్నారు. భూపాలపల్లిని జిల్లా చేసి అన్ని విదాల కలెక్టర్‌ను పెట్టి, ఎస్పీ కార్యాలయం కట్టి, మెడికల్ కాలేజీ తెచ్చి, 1000 డబుల్ బెడ్ రూంలు కట్టి, 19 వేల విరాసత్ ఉద్యోగాలు ఇచ్చి అన్నివిదాల అభివృద్ధి చేశామని, కాంగ్రెస్ భూపాలపల్లికి చేసింది ఏమిలేదని భూపాలపల్లి జిల్లా తీసేసేందుకు ఈయనెవ్వరని ముఖ్యమంత్రిని ఉద్దేశించి అన్నారు. భూపాలపల్లి ప్రజలు తెలివికల్లోల్లని జిల్లాను తీసివ్తే ఊరుకోరని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు 2500 ఇవ్వలేదని, 4వేల పిఛను ఇస్తలేరని, రైతు భరోసా ఇస్తలేరని మనం సోయి తెచ్చుకొని ఓట్లు వేయాలని అన్నారు. సింగరేణి నల్ల బంగారాన్ని వాల్ల అత్తగారి కొంగు బాంగారానికి కంట్రాక్టర్ల పేర 6వేల కోట్లు బావమర్ధికి రాసి ఇచ్చిండని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి బండ ప్రకాష్, మాజీ ఎమ్మల్యే వెంకటరమణారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు గండ్ర జ్యోతి, వికలాంగుల రాష్ట్ర మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి, మిర్యాల రాజిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## కెటిఆర్‌పై భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై భూపాలపల్లి జిల్లా కార్నర్ మీటింగ్ ప్రసంగంలో ఓటుకు నోటు కేసు ఆధారాల పోరెన్సిక్ ల్యాబ్ లో ఉన్న ఆధారాలను తగలపెట్టాడని, పూర్తిగా ఆధారాలు లేకుండా చేసాడు అనే నిరాధారమైన ఆరోపణలు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ట ను దెబ్బతిసే విధంగా వ్యాఖ్యలు చేసిన సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల రామారావు (కెటిఆర్) పై భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్ ఫిర్యాదు చేశాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేసి ఎన్నిక కోడ్ ఉల్లాగించిన కల్వకుంట్ల తారక రామారావు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ముఖ్యమంత్రి పై వ్యక్తిగత విమర్శలు చేసి రాజకీయ లబ్ది కోసం ఆరోపణలు చేసి ఎన్నికల కోడ్ ఉల్లాగించిన కేటీర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రెసిడెంట్ మట్టేవాడ సురేష్, పోతార్ల ప్రేమ్ కుమార్, అప్పల శ్రీనివాస్, లేతకారి రాజబాబు, శ్రీహరి నోముల నారాయణ, జన్ను రాజశేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ అభివృద్ధి కోసం బిఆర్‌ఎస్‌కే ఓటెయ్యండి



**ప్రజాపక్షం/జనగామ :** జనగామ అభివృద్ధి కోసం బిఆర్ఎస్‌కే ఓటు వెయ్యాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జనగామలో రోడ్ షో నిర్వయించారు. ఆర్‌టిసి చౌరస్తా నుండి బస్టాండ్, రైల్వే స్టేషన్, ధర్మకంచ, అంబేద్కర్ నగర్ మీదుగా బస్టాండ్ నుండి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. జనగామ ఎమ్మెల్యేగా ఆహర్నిషలు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యావైద్యమే లక్ష్యంగా పనిచేస్తూ నిరంతరం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానన్నారు. ఇక్కడ నయం కానీ రోగాలకు తన హాస్పటల్‌లో వైద్యం చేయించడం జరుగుతుందన్నారు. నయా పైసా ఖర్చు లేకుండా వైద్యం చేయిస్తున్నామన్నారు. జనగామ అభివృద్ధి కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తామని, అవసరమైతే తన నిధులు వెచ్చించి ప్రజల సమస్యలు పరిష్కరిస్తానన్నారు. అందుకే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గద్దల నర్సింగరావు, బాల్నె సిద్దిలింగం, శ్రీనివాస్‌రెడ్డి, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, పోకల జమున తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకోని ప్రేమజంట ఆత్మహత్య

**ప్రజాపక్షం/సిద్దిపేట :** ప్రేమికులు చెట్టుకు ఉరి వేసుకోని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది..స్థానికులు తెలిపిన వివరాల మేరకు చిన్న కోడూర్ మండలం పెద్ద కోడూర్ గ్రామానికి చెందిన బోనాల లింగం రెండవ కూతురు నవ్య (18), నారాయణ రావుపేట మండల కేంద్రానికి చెందిన మాదాన్నగారి యాదయ్య కుమారుడు సంపత్‌లు వరుసకు బావామరదలు. వీరి ప్రేమ వివాహనికి పెద్దలు ఒప్పుకున్నట్లు సమాచారం ఏమైందో తెలియదు కాని మధ్యాహ్నం పెద్దలింగారెడ్డిపల్లి గ్రామ శివారులో ఓ చెట్టుకు ఇద్దరు కలిసి ఉరి వేసుకున్నారు. సాయంత్రం అటు వైపు వెళ్తున్న వారు గమనించి సమాచరం ఇవ్వడంతో ఆత్మహత్య విషయం కుటుంబీకులకు తెలిసింది. సంఘటన స్థలానికి కుటుంబ సభ్యులు చేరుకోని విఫలిస్తుండటంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రేమజంట త్మహత్యకు గల కారాణాలు తెలియాల్సింది.

## పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన్ల కలెక్టర్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ఈ నెల 11న జరగనున్న సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కె.హైమావతి మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు అయేషా మస్రత్ ఖానం ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న చేర్యాల,హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్, ప్రజ్ఞాపూర్ పోలింగ్‌కు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఇతర సిబ్బందిని ర్యాండమైజేషన్ పద్దతిలో ఆన్లైన్‌లో కేటాయించారు. చేర్యాల మున్సిపాలిటీకి 147 మంది సిబ్బందిని,హుస్నాబాద్ మున్సిపాలిటీకి 240 మంది సిబ్బందిని,దుబ్బాక మున్సిపాలిటీకి 246 మంది సిబ్బందిని,గజ్వేల్ మున్సిపాలిటీకి 436 మంది సిబ్బందిని కేటాయించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఏవో రాజ్ కుమార్, డిఆర్డీవో జయదేవ్ ఆర్య,డిఈవో శ్రీనివాస్ రెడ్డి,ఎన్నికల సిబ్బంది,ఎలక్షన్ విభాగం అధికారులు,ఈడిఎం ఆనంద్,టెక్నికల్ సిబ్బంది

## సిద్దేశ్వరుని బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండలంలోని కొడవటూర్ శ్రీసిద్దేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ భాస్కర్‌రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఉత్సవాల విశిష్టతను చాటిచెప్ప వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వంశీ, ప్రధాన అర్చకులు ఓం నమశ్శివాయ, గ్రామ సర్పంచ్ కవిత మురళి, పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం, వార్డు సమగ్ర అభివృద్ధియే లక్ష్యం



**ప్రజాపక్షం/జనగామ :** ప్రజల సంక్షేమమం, వార్డు సమగ్ర అభివృద్ధియే తన లక్ష్యమని 16వ వార్డు బిజెపి అభ్యర్థి మాచర్ల స్వరూప అన్నారు. సోమవారం 16వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విజ్ఞానంతో ఆలోచించి ఓటు వేయాలన్నారు. 16వ వార్డు అభివృద్ధిలో వెనకబడిందని, ఈ వార్డులో అనేక మంది పేదలు ఉన్నారన్నారు. చదువుకు దూరంగా ఉన్న వారిని చదువుల బాధ్యత తాను తీసుకుంటానని, రోడ్డు, మురుగు కావ్వలు నిర్మాణం చేయిస్తానన్నారు. తాము అధికారంలో ఉన్నామన ఒకరు, ఎమ్మెల్యే ఉన్నాడని ఒకరు చెప్పడం కాదని, వార్డు అభివృద్ధి ఎలాంటి వ్యక్తులు ఉంటే జరుగుతుందో ఆలోచించి ఓటు వేయాలన్నారు. వృద్దులకు పింఛన్లు రావాలని, నాణ్యమైన తాగునీరు అందించాలని, వార్డు పరిశుభ్రంగా ఉండాలన్నారు. అలా అయితేనే ఇక్కడి ప్రజలు రోగాల భారీన పడకుండా సంతోషంగా ఉంటారన్నారు. అందకే 11న పోలింగ్ జరుగుతున్నందున తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## అందెశ్రీ సంకలనంలో భాగమైన కాటారం వాసి గౌరోజు



**ప్రజాపక్షం/కాటారం;** హైదరాబాద్‌లో భవాని వేదిక అధ్యక్షుడు వైరాగ్యం ప్రభాకర్ సంపాదకత్వంలో నిర్వహించిన ప్రజాకవి అందెశ్రీ కవితా సంకలనం పుస్తకావిశ్కరణ త్యాగరాయ గాన సభ గండవరపు హనుమంత రావు కళావేదికల వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా కాటారం గ్రామానికి చెందిన గౌరోజు సదానందం బాపూజీ యోగాచార్యులు మోటివేషన్ స్పీకర్‌గా పంపిన కవితలు,శీర్షికలు అందెశ్రీ పుస్తకంలో ప్రయచురించారని అందులో భాగంగా కాటారం వాసి గౌరోజి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కవితల పట్ల ముఖ్య అతిధులు గా పాల్గొన్న పలువురు అభినందించారు.అనంతరం ప్రవంసా పత్రంలో షీల్డ్ అందిచారు.ఈ కార్యక్రమంలో పుస్తకావిశ్కరణ ముఖ్య అతిధిగా బైసా దేవదాస్,నేటి నిజం పత్రికా సంపాదకుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం,రచయితల సంఘం అధ్యక్షుడు శ్రీపాణ్యాం దత్త శర్మ,ప్రముఖ కవి రచయిత కాలమిస్ట్ ప్రవచన కర్త మౌనశ్రీ మల్లిక్,తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ స్థలాలలోనే వాహనాలు నిలపాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు కెటాయించిన పార్కింగ్ స్థలాలలోనే వాహనాలను పార్కింగ్ చేయాలని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. సోమవారం మండ కేంద్రంలోని సోమన్న ఆలయంలో డీసీపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 14 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు చేయబోయే సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరు స్వామివారి దర్శనానికి వెళ్లేటపుడు విధిగా క్యూలైన్ పాటించి దేవస్థాన సిబ్బందికి, పోలీసులకు సహకరించాలన్నారు. ఆయన వెంట ఆలయ అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల తనిఖీ.. బుకింగ్ యాప్‌పై అవగాహన



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కొమురంభీం ఆసిఫాబాద్‌జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ సోమవారంతనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాలలో ఉన్న రైతులు, ఎరువుల డీలర్లకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాఫ్ వినియోగంపై అవగాహణ కల్పించారు. డీలర్లు ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ వివరాలను వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని, అలాగే యాప్‌లో స్టాక్ వివరాలను నిరంతరం అప్డేట్ చేయాలని సూచించారు. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌కు సంబంధించిన ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత ఎఇఓ, ఎఓలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. నేటి నుండి ప్రతి రైతు వేదికలో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తామని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**కామారెడ్డి జిల్లా మహ్మద్‌నగర్ మండలంలోని తుంకిపల్లి గ్రామానికి చెందిన ఒల్లెపు రవికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి సోమవారం సిఎంసహాయనిధి చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబానికి సిఎంసహాయనిధి బాసటగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు కుమ్మరి రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి కృష్ణ, లింగాల అంజన్న, నర్సింలుపటేల్, రషీద్‌పటేల్, ఎడ్ల సాయిలు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాలుర ఆశ్రమ పాఠశాల కబడ్డీ జట్టుకు టీషర్టుల పంపిణీ




**ప్రజాపక్షం/తిర్యాణి:** సిఎం చాంఫియన్‌షిఫ్‌లో భాగంగా నిర్వహిస్తున్న కబడ్డి జిల్లా స్థాయి పోటీల్లో తమ ప్రతిభను పాఠశాల నుండి వెళ్ళనున్న క్రీడాకారులకు ఎంజిఆర్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో సోమవారం టీషర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి తమ మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు క్రమశిక్షణను, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజిఆర్ యువ సైన్యం పౌండర్ సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు మడవి గణవంతురావ్, ఎఎస్ఐ రాథోడ్ నారాయణ,కానిస్టేబుల్ అనిల్‌కుమార్, ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు , పిడిలు కర్సెంగ శ్రీనివాస్, ఉపేందర్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ముగిసిన సిఎంకప్ జిల్లా స్థాయి క్రీడల ఎంపికలు..

### రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల సిద్ధం..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎంకప్ 202526 క్రీడల్లో భాగంగా నిర్మల్ జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ ఉత్సాహభరితంగా ముగిసింది.పట్టణంలోని వాసవి వరల్డ్ స్క్యూల్ సమీపంలో గల క్రీడా మైదానంలో చివరి రోజు నిర్వహించిన ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు భారీగా తరలివచ్చారు.జిల్లాలోని మూడు అసెంబ్లి నియోజకవర్గాల నుండి సుమారు 900 మంది క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవడానికి హాజరయ్యారు.వీరితో పాటు 120 మంది వ్యాయామ ఉపాధ్యాయులు,వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు ఈ ఎంపిక ప్రక్రియలో క్రియాశీలకంగా వ్యవహరించారు.ఈ సందర్భంగా జిల్లా క్రీడల అధికారి(డివైఎస్‌ఓ)శ్రీకాంత్‌రెడ్డి,ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.మైదానంలో కబ్బడీ, యోగా, టెక్వాండో, పవర్ లిఫ్టింగ్,బాక్సింగ్,జిమ్నాస్టిక్స్,ఉషు, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, సేపక్ తాక్రా,మల్లఖంబ్,రెజ్లింగ్ వంటి పలు విభాగాల్లో పోటీలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. క్రీడాకారులు పోటాపోటీగా తలపడి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.ఈ జిల్లా స్థాయి ఎంపికల్లో ప్రతిభ కనబరించిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో నిర్మల్ జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పీఈటీ సంఘాల బాధ్యులు,వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి మరమ్మతులకు 3 కోట్లు తీసుకరాలేని నిధులు తీసుకవస్తారా




**ప్రజాపక్షం/భీమ్‌గల్:**భీమ్‌గల్ మున్సిపాలిటీని రాబంధులు, బకాసురుల బారి నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత పట్టణ ప్రజలందరిపై ఉందని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం భీమ్‌గల్‌లో చివరి రోజు నిర్వహించిన బీఆర్ఎస్ అభ్యర్థుల భారీ ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని వేముల విమర్శించారు. ఒకసారి నమ్మితే మోసం చేసినవాడిది తప్పు రెండోసారి కూడా నమ్మితే నమ్మిన వాడిదే తప్పు అవుతుందని పేర్కొంటూ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలో భీమ్‌గల్‌లో ఒక్క పైసా పని కూడా జరగలేదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయంలో మంజూరైన అభివృద్ధి పనులను కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారని వేముల ఆవేదన వ్యక్తం చేశారు. రూ.11.5 కోట్ల నిధులు తాను మంజూరు చేయించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను రెండేళ్లుగా నిలిపివేశారని ఆరోపించారు. 100 పడకల ఆస్పత్రి 80 శాతం పనులు పూర్తయిన ఆస్పత్రిని ఎందుకు పూర్తి చేయలేదని మహేష్‌కుమార్‌గౌడ్‌ను ప్రశ్నించారు. భీమ్‌గల్ ప్రజల సౌకర్యార్థం తాను తెచ్చిన బస్సు డిపోను ఈ ప్రభుత్వం మూసివేసిందని మండిపడ్డారు. రైతులకు ఉపయోగపడే మార్కెట్ పనులను కూడా కాంగ్రెస్ అటకెక్కించిందన్నారు. డబ్బులతో ఓట్లు కొనాలని చూస్తున్నారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులు సంచులు పట్టుకుని వస్తున్నారని, ఒక్కో వార్డుకు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తూ ఓట్లు కొనాలని చూస్తున్నారని విమర్శించారు. డబ్బులిస్తే తీసుకోండి కానీ ఓటు మాత్రం కారు గుర్తుకే వేయండని పిలుపునిచ్చారు. భీమ్‌గల్‌ను దోచుకోవడానికి సిద్ధంగా ఉన్న బకాసురుల చేతుల్లో పెట్టవద్దని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు రేవంత్ రెడ్డి చెప్పిన అబద్ధపు హామీలే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ భీమ్‌గల్‌కు వచ్చి 'ఇవి చేస్తాం.. అవి చేస్తాం' అంటూ హామీల వర్షం కురిపిస్తున్నాడు. ఆయన కొత్తగా చెప్పింది ఏమి లేదు. బ్రిడ్జి మరమ్మతులకు 3 కోట్లు తీసుకరాలేని వారు 363 కోట్లు నిధులు తీసుకవస్తారా తుమ్మితే ఊడిపోయేది పీసీసీ పదవి అన్నారు. కానీ గతంలో భీమ్‌గల్ ప్రజలకు కష్టకాలం వచ్చినప్పుడు ఆయన ఎక్కడ ఉన్నారనే ప్రశ్నకు సమాధానం చెప్పాలి. భీమ్‌గల్ ప్రభుత్వ ఆస్పత్రి పనులు ఆగిపోయినప్పుడు ఎందుకు రాలేదు ? నేను తీసుకొచ్చిన రూ.11 కోట్ల అభివృద్ధి పనులను కావలనే నిలిపివేసినప్పుడు ఎందుకు స్పందించలేదు ? భీమ్‌గల్ మార్కెట్ యార్డు నిర్మాణం పూర్తిగా పూర్తి కాకుండా నిలిచిపోయినప్పుడు ఎందుకు పట్టించుకోలేదు ? పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌తో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ముగ్గురు కార్పోరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, మానాల మోహన్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి సునీల్ రెడ్డి అందరూ కలిసి ఇప్పుడు ఎన్నికలు ఉన్నాయనే కారణంతో భీమ్‌గల్‌పై దండయాత్ర చేస్తున్నారు. భీమ్‌గల్ అంటే తనకు ఎంతో ప్రాణమని, ఒక తండ్రి తన బిడ్డను ఎలా చూసుకుంటాడో భీమ్‌గల్‌ను కూడా తాను అలాగే అభివృద్ధి చేశానని వేముల భావోద్వేగంగా చెప్పారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లను బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే నిలిచిపోయిన పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో బీమ్‌గల్ మున్సిపల్ అభ్యర్థులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన అఖండ హరినామ సప్తాహ శివరాత్రి ఉత్సవాలు..

**ప్రజాపక్షం/ముధోల్:**మహాశివరాత్రిని పురస్కరించుకుని మండల కేంద్రమైన ముధోల్ లో గల పశుపతినాథ్ శివాలయ ప్రాంగణంలో ప్రతి ఏటాలాగే నిర్వహించే అఖండ హరినామ సప్తాహ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది.సప్తాహలో మొదటి రోజు ఉదయం దిండి రూపంలో హనుమంతునికి,మహాలక్ష్మి దేవికి,శివునికి పూజలు చేసి తదనంతరం జ్ఞానేశ్వరి పారాయణం,హరిపాట్,సాయంత్రం 9 నుండి 11 గంటల వరకు కీర్తన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.అదేవిధంగా భజన కార్యక్రమం సైతం చేయనున్నారని వెల్లడించారు.సప్తాహ రెండవ రోజు వేకువజామున కాగడహారతి కార్యక్రమం ఉంటుందన్నారు.సప్తాహ మొదటి రోజున దిండిలో పాల్గొనడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారని పేర్కొన్నారు.ఏడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో గ్రామస్తుందరూ పాటుపడాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు తాలూకా అధ్యక్షుడు రోళ్ళ రమేష్,విడిసి అధ్యక్షుడు విఠల్,ఉపాధ్యక్షుడు కేర్బా,కోశాధికారి వెంకటేష్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అరమాసం బంగారం అందజేసిన సర్పంచ్



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి:**మండల కేంద్రంలో నిరుపేద వర్గాలకు చెందిన మహిళ వివాహనికి సోమవారం అరమాసం బంగారం పెళ్లి కానుకగా సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ అందజేశారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన దిలీప్ సింగ్ కుమార్తె గోకెటాక్ పాయల్‌కు ఈ కానుక అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్, కార్యదర్శి గంగాజమున, సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంకప్ బాక్సింగ్‌లో కెజిబివి విద్యార్థినుల స్వర్ణ పతాకాలు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎంకప్ 2025–26 జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో నిర్మల్ అర్బన్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబివీ)విద్యార్థినులు అజేయులుగా నిలిచి పతకాల పంట పండించారు.సోమవారం జరిగిన ఈ క్రీడా పోటీల్లో పాఠశాలకు చెందిన నలుగురు క్రీడాకారిణులు అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రత్యేక అధికారి(ఎస్.ఓ)సూజాత వెల్లడించారు.ముఖ్యంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న రొడ్డ అనన్య 4446 కేజీల విభాగంలో,గాయక్వాడ్ హర్షిత 5052 కేజీల విభాగంలో,సత్తాల వనజ 5457కేజీల విభాగంలో,బి.మల్లేశ్వరి 6063 కేజీల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్నారు.జిల్లా స్థాయిలో సత్తా చాటిన ఈ నలుగురు క్రీడాకారిణులు త్వరలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి సిఎంకప్ పోటీల్లో తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఎస్.ఓ తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినులు క్రీడల్లో ఈ స్థాయిలో రాణించడం పట్ల ఆమె ప్రత్యేక హర్షం వ్యక్తం చేయాగా,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు,సిబ్బంది విజేతలను ఘనంగా అభినందించారు.

## బిఆర్ఎస్ పాలనలోనే నిర్మల్ అభివృద్ధి..

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మల్ పట్టణంలోని 3వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముమ్మరంగా పర్యటించాయి.సోమవారం వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని,బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం గడప గడపకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేసీఆర్ నాయకత్వంలో నిర్మల్ పట్టణం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చెందిందని కొనియాడారు.నిర్మల్‌ను ప్రత్యేక జిల్లాగా చేసి,ప్రజల చెంతకే పాలనా సౌకర్యాలను తీసుకువచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని గుర్తుశారు.గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయని,ఆ అభివవృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీలో గెలిపించాలని కోరారు.మళ్ళీ బిఆర్ఎస్ విజయం సాధిస్తేనే పట్టణం మరింత పురోగతి సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జీ రాంకిషన్ రెడ్డి,బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్,స్థానిక నాయకులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.
శ్రేణులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు మరింత వేగవంతం చేయాలి

### మండల అభివృద్ధి అధికారి అల్బర్ట్..

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట :** మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి అల్బర్ట్ అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని చెడ్వాయి అటవీ ప్రాంతంలో జరుగుతున్న ట్రెంచెస్ ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులు సక్రమంగా జరిగితేనే గ్రామాభివృద్ధికి విఓ సంగాలకు కార్యాలయాలు మంజూరు అయ్యాయని అన్నారు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం కింద పాఠశాల భవనాలు , మరుగుదొడ్లు మంజూరు అవుతాయని తెలిపారు. కూలీలకు ఇచ్చిన కొలతలతోనే పనులు చేపట్టాలని ఉపాధి హామీ పథకం ద్వారా ఎంత ఎక్కువ పని చేపడితే అంత గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఏప్రిల్ నుండి నూట ఇరవై ఐదు రోజుల పని దినాలు పెరిగాయని తెలిపారు. ఇక ముందు పేస్ ఫోటోతోనే కూలి హాజరు నమోదు అవుతుందని నిబంధనల ప్రకారమే పనులను కొనసాగించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో పనులు నిరంతరంగా కొనసాగించేలా కూలీలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మాధవ్, కొండపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్ , ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.